**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేది : 31 ఆగష్టు, 2020.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : ప్రభుత్వ విద్యాలయాల్లో పనిచేస్తున్న గెస్ట్, పార్ట్‌టైమ్ అద్యాపకులకు లాక్‌డౌన్ కాలపు జీతాలు చెల్లించాలని కోరుతూ...**

**ఆర్యా!**

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ, ఆంధ్రప్రదేశ్ మహాత్మ బాపూ జ్యోతిరావ్ పూలే గురుకుల విద్యాలయాల సంస్థ, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ జిఎంసి బాలయోగి గురుకుల విద్యాలయాల సంస్థ, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయా సంస్థలలో దాదాపు 5,300 మంది గెస్ట్ ఉపాధ్యాయులు మరియు అద్యాపకులుగా పనిచేస్తున్నారు. వీరిని 2004లో నాటి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో పార్ట్‌టైమ్ అద్యాపకులుగా నియమించారు. అనంతరం పూర్తికాలపు గెస్ట్ అద్యాపకులుగా విధులు నిర్వహిస్తున్నారు. వీరికి నామమాత్రపు జీతాలు మాత్రమే చెల్లిస్తున్నారు. మార్చి 20 నుండి కరోనా ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యాలయాలకు లాక్‌డౌన్ ప్రకటించింది. ఆ నాటి నుండి వీరికి జీతాలు చెల్లించడం లేదు. ప్రయివేటు యాజమాన్యాల క్రింద ఉద్యోగాలు చేస్తున్నవారిని లాక్‌డౌన్ కాలంలో యాజమాన్యాలే ఆదుకోవాలని ప్రభుత్వం చెప్పింది. అయితే ప్రభుత్వ గురుకుల విద్యాలయాల్లో పనిచేస్తున్న గెస్ట్ ఉపాధ్యాయుల ఎడల మాత్రం ప్రభుత్వం ఆ బాధ్యత నిర్వహించలేదు.

గత 5 నెలలుగా జీతాలు లేకపోవడంతో వీరి కుటుంబాలు తీవ్ర ఆర్థిక సుడిగుండంలో ఉన్నాయి. రెగ్యులర్ అద్యాపకులతో సమానంగా అర్హతలు కలిగిన వారిని ప్రభుత్వం నియమించి గెస్ట్ ఉపాధ్యాయులనే పేరుతో పనిచేయించుకొంటూ వచ్చింది. రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా వీరు పనిచేస్తున్నారు. సుప్రీం కోర్టు సమాన పనికి సమానవేతనం చెల్లించాలని తీర్పు చెప్పింది. కానీ వీరికి సమాన వేతనం చెల్లించడం లేదు.

కావున గురుకుల విద్యాలయాల్లో పనిచేస్తున్న గెస్ట్ అద్యాపకుల వేతనాల సమస్య న్యాయమైంది. కావున లాక్‌డౌన్ కాలపు జీతాలు వెంటనే చెల్లించాలని, వారందరి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని, సుప్రీం కోర్టు తీర్పుననుసరించాలని సమాన పనికి సమానవేతనం విధానాన్ని పాటించాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి